తెలంగాణను ఎడారిగా మార్చే కుట్ర

- రేవంత్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- 13న నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఫిబ్రవరి 10: కృష్ణానది నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ నెల 13న నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం తన కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో నిర్వహించిన సమావేశంలో బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రానున్న రోజుల్లో తెలంగాణ ఎడారి కాబోనుందని, తెలంగాణ హక్కులను కేంద్రానికి తాకట్టుపెట్ట బోతుందని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి తెలంగాణ హక్కులు అప్పగిస్తే నీటి కష్టాలు తప్పవని, అవసరం వచ్చినప్పుడు కేంద్రాన్ని నీళ్లు అడుక్కునే పరిస్థితి ఏర్పడనుందన్నారు. కృష్ణా జలాల విషయంలో కేంద్రం, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ 13న నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని కోరారు. ప్రజల కిచ్చిన హామీలను నెరవేర్చలేక గత ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, రాకేశ్‌కుమార్, వై. శ్రీనివాస్, శ్యామ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్, సురేందర్, మాధవి, రూప, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

25న 'ది సీక్రెట్ ఆఫ్ వర్క్' క్విజ్ పోటీలు

కవాడిగూడ, ఫిబ్రవరి 10: సుభాష్ చంద్రబోస్ లాంటి నాయకులలో స్ఫూర్తి నింపిన వివేకానంద ఆలోచనా ధోరణి ఎంతటి శక్తివంతమో నేటి తరానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో ఆర్యజనని, రామకృష్ణమఠం సంయుక్తంగా జాతీయ స్థాయి క్విజ్ పోటీలను ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు అమ్మ, ఆర్యజనని ఇన్‌చార్జి అనుపమారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివేకానందుడు బోధించిన కర్మ యోగ సిద్ధాంతం ఆధారంగా 'ది సీక్రెట్ ఆఫ్ వర్క్'అనే పేరుతో క్విజ్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ఓపెన్ బుక్ పద్ధతిలో చేపడుతున్నట్లు తెలిపారు.18 ఏండ్ల నుంచి 30 ఏండ్ల యువతీ యువకులు ఈ పోటీకి అర్హులని, విజేతలకు రూ. 30 లక్షలకు పైగా స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు ఆమె తెలిపారు. 120 పేజీలున్న కర్మయోగ పుస్తకాన్ని ఆకలింపు చేసుకుంటే ఈ పోటీలో పాల్గొనవచ్చన్నారు. రిజిస్ట్రేషన్‌లకు ఈ నెల 15 చివరి తేదీ అని అన్నారు. www.ajcontest.org ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, వివరాలకు 9959696222 నంబర్‌లో సంప్రదించాలని అన్నారు.

విద్యుత్ మీటర్లకు ఆధార్ అనుసంధానం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం అర్హులైన వారి వివరాల సేకరణకు శనివారం అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలో ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ డీఈ శ్యామ్‌సుందర్‌రెడ్డి నేతృత్వంలో విద్యుత్ శాఖ ఎడీలు, ఏఈలు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి విద్యుత్ మీటర్లకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను చేపట్టారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 10

ప్రభుత్వ రంగ బ్యాంకులపై కుట్ర

కాచిగూడ,ఫిబ్రవరి 10: ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్. శంకర్ అన్నారు. యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ సంయుక్త ప్రాంతీయ ద్వివార్షిక మహాసభలు ఏఐబీఈఏ కార్యనిర్వాహక అధ్యక్షుడు టి. రవీంద్రనాథ్ అధ్యక్షతన శనివారం కాచిగూడ మున్నూరు కాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎన్.శంకర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.భాస్కర్‌రావు, ఎ.రవికుమార్, సమద్‌ఖాన్, ఎన్.శ్రీనివాస్‌రావు, రజనీకాంత్, ఎం.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

అయోధ్యనగర్ విజ్ఞాన్ మోడల్ హైస్కూల్ డైరెక్టర్ జి.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఫుడ్‌ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క రుచులతో పసందైన వంటకాలను తయారు చేసి ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. చిన్నారులు తయారు చేసిన రుచులను పాఠశాల సిబ్బందితో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మెచ్చుచున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి.

– చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 10

ఆటోడ్రైవర్ అరెస్ట్

కాచిగూడ, ఫిబ్రవరి 10: చాయ్ అమ్ముకుంటున్న ఓవ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఆటోడ్రైవర్‌ను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణ రాజు, ఎస్సై పి.రవికుమార్ కథనం ప్రకారం.. నింబోలిఅడ్డా ప్రాంతానికి చెందిన ఎం. సాయికుమార్(28) ఆటోడ్రైవర్. మౌలానాఆజాద్‌నగర్‌కు చెందిన అబ్దుల్ గఫర్ (50)నింబోలిఅడ్డా ప్రాంతంలో చాయ్ అమ్ముకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఆటోడ్రైవర్ తనను డబ్బుల కోసం వేధించినట్లు తెలిపాడు. దీంతో అతను కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శనివారం సాయికుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

మెహిదీపట్నం ఫిబ్రవరి 10: ప్రజల శాంతి, భద్రతలకు విఘాతం కల్గిస్తే ఊరుకునేది లేదని దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అప్పాజ్ అహ్మద్ అన్నారు. శనివారం హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నగరంలోనే పేరుమోసిన రౌడీషీటర్లు మహ్మద్ కైసర్, మహ్మద్ యూసుఫ్ అలియాస్ జంగ్లీ యూసుఫ్‌లతో పాటు పలువురు రౌడీషీటర్లకు అదనపు డీసీపీ ,ఆసిఫ్‌నగర్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డిలతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరించారు.

సాహితీ వికాసంతోనే..

సవాళ్లను అధిగమించే శక్తివంతమైన నవతరం సృష్టికి బాల సాహిత్యమే మూలమని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బుక్ ఫెయిర్‌లో బాల వికాస్ పోస్టర్‌ను ఆయన బుక్ ఫెయిర్ అధ్యక్షుడు గౌరీ శంకర్‌తో కలిసి ఆవిష్కరించారు. చొక్కారపు వెంకటరమణ, సీఏ ప్రసాద్, వీఆర్ శర్మ పాల్గొన్నారు. – కవాడిగూడ, ఫిబ్రవరి 10

ప్రేమికుల దినోత్సవాన్ని బహిష్కరించాలి

దేశంలో ఫిబ్రవరి 14వ తేదీన జరిపే ప్రేమికుల దినోత్సవాన్ని బహిష్కరించాలని శనివారం భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మనోజ్ మొగిలిగిద్ద, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

– కాచిగూడ, ఫిబ్రవరి 10

అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విధంగా కురుమ, గొల్లల కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతోపాటు టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అసెంబ్లీలో కలిసి వినతిపత్రం సమర్పించారు. లోకేశ్‌యాదవ్, చరణ్ కౌషిక్ పాల్గొన్నారు. – అబిడ్స్, ఫిబ్రవరి 10

మురికివాడల్లో డీసీ పర్యటన ..

కమలానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న డీసీ మారుతీ దివాకర్

అంబర్‌పేట, ఫిబ్రవరి 10: గోల్నాక డివిజన్‌లో పరిధిలో గుర్తించిన మురికివాడల్లో అంబర్‌పేట సర్కిల్ డీసీ వేణుగోపాల్, ప్రాజెక్టు అధికారి రజితతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్‌లోని కమలానగర్, తులసీరాంనగర్(లంక)లో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగారు. ఈ సందర్భంగా కమలానగర్‌లో కంచె తొలగించి చెత్త వేస్తున్నారని, అక్కడ ఎత్తైన గోడను నిర్మించాలని చెప్పారు. మ్యాన్‌హోళ్లు అధ్వానంగా మారాయని, డ్రైనేజీ సమస్య ఉందని డీసీ దృష్టికి తీసుకువచ్చారు. తులసీరాంనగర్ లంకలో కూడా డ్రైనేజీ సమస్య బాగా ఉందన్నారు. ఈ సమస్యలను తెలుసుకున్న డీసీ సంబంధిత అధికారులకు చెప్పి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.

టీవీ ప్రజెంటర్స్‌కు పురస్కారాల ప్రదానం

ఆరాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో టీవీ న్యూస్ ప్రజెంటర్స్ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ మీడియా సంస్థలలో పని చేస్తున్న న్యూస్ ప్రజెంటర్స్‌కు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, చిల్లా రాజశేఖర్‌రెడ్డి, లంకా లక్ష్మీనారాయణ, కె.విజయలక్ష్మి, జి.హనుమంతరావు, యుగేంధర్‌రెడ్డి, ఇందిరారెడ్డి, ఉమర్‌ఖాన్, శైలజ, వసంత రాయలు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, ఫిబ్రవరి 10

'మహాభారతం అన్‌రావెల్డ్ - 2' పుస్తకం ఆవిష్కరణ

మహాగతే ఫౌండేషన్ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవాన్ని శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అమీ గణత్ర రచించిన 'మహాభారతం అన్‌రావెల్డ్– 2' పుస్తకాన్ని ఆధ్యాత్మికవేత్త మహాగతే ఫౌండేషన్ గురువు శ్రీత మహాగతే ఆవిష్కరించారు. కన్వీనర్ పవన్ వల్లూరి, కార్యదర్శి సాయికుమార్, సౌత్ హేడ్ ఇందిరా పల్లవి, బృహత్ ఫౌండేషన్ పంకజ్ సక్సేనా పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి10

ప్రముఖ నర్తకి విజయలక్ష్మికి సత్కారం

చైతన్య ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం దండిబొట్ల వైకుంఠనారాయణ రచనలోని 'నవరస దైవ విలాసం' శీర్షికతో నృత్యాంశాలను ప్రముఖ నర్తకి కనక విజయలక్ష్మి ప్రదర్శించి ప్రశంసలు పొందారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరిక్రిష్ణ, జి. సత్యవాణి, కె.కె రాజా, డాక్టర్ జి అనూహ్యారెడ్డి ఈ సందర్భంగా విజయలక్ష్మిని సత్కరించారు. – తెలుగు యూనివర్సిటీ

త్రినాథరావుకు డాక్టరేట్

ప్రముఖ గాయకుడు, అంతర్జాతీయ గాన కళారత్న చింతలపూడి త్రినాథరావుకు సంగీతంలో గౌరవ డాక్టరేట్ లభించింది. దశాబ్ద కాలంగా సంగీత రంగంలో విశేషంగా కృషి చేస్తున్న త్రినాథరావును ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ సంస్థ గౌరవ డాక్టరేట్‌కు ఎంపికచేసింది. శనివారం సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి ఎస్ వేణుగోపాలాచారి ముఖ్య అతిథిగా పాల్గొని త్రినాథరావుకు గౌరవ డాక్టరేట్ అందజేసి సత్కరించారు. పురస్కారం అందుకోవడం పట్ల త్రినాథరావు సంతోషం వ్యక్తం చేశారు.

– ముషీరాబాద్, ఫిబ్రవరి 10

జేఎన్‌పీఎఫ్‌పీయూలో అస్లీ 2024ను ప్రారంభిస్తున్న సాలార్‌జంగ్ మ్యూజియం మాజీ డైరెక్టర్ ఏ నాగేందర్‌రెడ్డి,వర్సిటీ వీసీ కవితాదర్యానీరావు

అస్లీ–2024 ప్రదర్శన ప్రారంభం

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 10:మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలోని కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పెయింటింగ్ విభాగం ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఆధ్వర్యంలో అస్లీ(ఆన్యువల్ స్టూడెంట్స్ లర్నింగ్ అండ్ ఇంటరాక్షన్–2024)ఎగ్జిబిషన్‌కు సాలార్‌జంగ్ మ్యూజియం మాజీ డైరెక్టర్ ఏ నాగేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కవితా దర్యానీరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొడాలి సుందర్‌కుమార్, సీఎఫ్ఏ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గంగాధర్, పెయింటింగ్ విభాగం కో–ఆర్డినేటర్ జే వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ఏలోని విభాగాల అధిపతులు కాంతారెడ్డి, కమల్‌రాయ్, ఆనంద్, మురళీమాధవ్ పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాసంస్థ వార్షిక క్రీడోత్సవంలో ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే..

చిక్కడపల్లి, ఫిబ్రవరి10: విద్యార్థులకు క్రీడలు, ఆటపాటలే మనోవికాసాన్ని అందిస్తాయని, చదువుతో పాటు క్రీడలు ముఖ్యమేని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాసంస్థ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన పాఠశాల వార్షిక క్రీడోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్, చెస్ లాంటి క్రీడల్లో విద్యార్థులు పాల్గొని నైపుణ్యాన్ని కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల కరస్పాండెంట్ సరోజా వివేక్ ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యకు నామమాత్రపు కేటాయింపులే

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 10 : రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యకు నామమాత్రంగానే నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ అన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ. 2,75,891 కోట్లలో కేవలం విద్యకు రూ. 21,389కోట్లు కేటాయించడం, బడ్జెట్‌లో 7.75 శాతంతోనే సరిపెట్టడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో 15 శాతంగా హామీనిచ్చిన నేతలు గెలిచిన తరువాత మరిచిపోయారని విమర్శించారు. రూ.26 వేల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, మరుగుదొడ్ల నిర్వహణ గురించి ప్రస్తావనే లేకుండా మమ అనిపించారని ఆయన దుయ్యబట్టారు. విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూనే రాబోయే ఇంటర్నేషనల్ స్కూళ్లకు మాత్రం రూ. 500 కోట్లు కేటాయించడం ఏమిటని రవీందర్ ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి రూ. 3 వేల కోట్లు కోరగా కేవలం రూ. 500 వందల కోట్లు కేటాయించడంతో ఈ ప్రభుత్వం గత సర్కార్ కన్నా మెరుగ్గా చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు.

అధికారుల పర్యటన

మెహిదీపట్నం డివిజన్‌లో శనివారం జీహెచ్ఎంసీ సర్కిల్ –12 డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అధికారులు అంబేద్కర్‌నగర్, జాన్‌దార్‌నగర్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో అధికారులు పలుసమస్యలపై చర్చించారు. నోటిఫైడ్ స్లమ్ కార్యక్రమంలో భాగంగా బస్తీలలో పర్యటిస్తున్నామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 10

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 10: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వృద్ధుడు (65) శనివారం డబీర్‌పుర–మలక్‌పేట రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై పింక్ చొక్క, నలుపు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8143807592లో సంప్రదించాలని కోరారు.

12న భక్త రామదాసు జయంతి ఉత్సవాలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి10: రామదాసు జయంతి ఉత్సవాలు ఈనెల 12వ తేదీ ఉదయం 7 గంటలకు ట్యాంక్‌బండ్‌పై రామదాసు విగ్రహం ఎదుట నిర్వహిస్తామని హరిహర ఫౌండేషన్ అధ్యక్షుడు మారగాని శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆధ్యాత్మికవేత్తలు పాల్గొంటారని తెలిపారు.

సుందరకాండ పారాయణం

అబిడ్స్, ఫిబ్రవరి 10: గుడిమల్కాపూర్ శివబాగ్‌లోని శివాలయంలో సుందరకాండ పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్‌నగర్ కాలనీ, పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు చార్ మహల్ రామాయణ్ మండల్ ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రామకోటి, హనుమాన్‌చాలీసా పుస్తకాలను భక్తులకు అందజేశారు.

కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు చెల్లించాలి

మెహిదీపట్నం ఫిబ్రవరి10: ప్రభుత్వ ఏరియా ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు లేవని, దీంతో అందరూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ కో–కన్వీనర్ ఎం. విష్ణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లాను జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో కలిసి విష్ణు వినతి పత్రం అందజేశారు. స్పందించిన సూపరింటెండెంట్ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు ఇవ్వాలని కోరారు.

ఆచార్య మృణాళినికి పురస్కారం ప్రదానం చేసిన వక్తలు

తెలుగు సాహిత్యంలో మృణాళినిది ప్రత్యేక ముద్ర

రవీంద్రభారతి, ఫిబ్రవరి10: తెలుగు సాహిత్యంలో ఆచార్య మృణాళినిది ప్రత్యేక ముద్ర అని జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు కొనియాడారు. రవీంద్రభారతిలోని కాన్ఫరెన్స్ హాల్‌లోబుర్రా సుబ్రహణ్యశాస్త్రి 87వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి ఆచార్య మృణాళినికి బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు మృణాళినికి పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త ఏనుగు నరసింహారెడ్డి, ఓలేటి పార్వతీశం,ఆచార్య నాగిరెడ్డి, రేవతి రామకృష్ణ, భాగి శివశంకర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సులకు శాపంగా 317 జీవో

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 10: వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులకు 317 జీవో శాపంగా మారిందని నర్సులు ఆందోళన బాట పట్టారు. ఈ మేరకు శనివారం డీఎంఈ కార్యాలయంలో కొనసాగుతున్న నర్సింగ్ ఆఫీసర్ల నియామకాల ప్రక్రియను స్టాఫ్‌నర్సులు అడ్డుకున్నారు. 317 జీవోను రద్దు చేసిన అనంతరమే ప్రక్రియ కొనసాగించాలని కార్యాలయం ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు. అయితే 2021లో స్టాఫ్ నర్సులుగా నియామకం పొంది రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు 317 జీవో ద్వారా కుటుంబాలకు దూరంగా వందల కిలోమీటర్లు వెళ్లి, ఎలా విధులను నిర్వర్తించాలని బాధిత స్టాఫ్ నర్సులు అధికారులను ప్రశ్నించారు. ఈ విషయమై బాధిత స్టాఫ్ నర్సులతో దరఖాస్తులను సేకరించి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని అధికారులు తెపడంతో వారు శాంతించారు.

డీఎంఈ ప్రధాన కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న బాధిత స్టాఫ్ నర్సులు

సర్వోదయ కాలనీ అధ్యక్షుడిగా ప్రవీణ్‌రాజ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి10: రాంగనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి సర్వోదయకాలనీ, సూర్యనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొన్నాల ప్రవీణ్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా గురువాజ్ పట్వారి, కోశాధికారిగా శేఖర్, ఉపాధ్యక్షులుగా తిరుమల, ప్రతాప్, నాగేశ్, రవి, పి. నియక్‌కుమార్, ఎస్. బాలచందర్, కిశోర్ కుమార్, లీగల్ అడ్వైజర్ బి.హనుమంతు, గోపాలచారి, ఉప కార్యదర్శి పి.ప్రతీక్, రాహుల్ కుమార్ సింగ్, సుమన్ , సిరాజ్ మొయినుద్దీన్, సి.హెచ్.సర్వన్, కార్యనిర్వాహక కార్యదర్శి పి.మధు, టి.అనంత్, రోహిత్ కుమార్, ఏ చంద్రశేఖర్, పి.రవీంద్ర ప్రసాద్, పి.విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మీదేవి, అంజమ్మ, వీణ, వినోద్‌కుమార్, చిత్తరంజన్, అడ్వైజర్స్ సత్యనారాయణ, చిత్తయ్య, రామచంద్ర, వీర్‌కుమార్, వినయ్‌కుమార్, కనకరాజు లు నియమితలుయ్యారు.

సన్మానం

టీఎస్‌పీఎస్‌సీ సభ్యుడుగా నియమితులైన డాక్టర్ యాదయ్యను ఆయన కార్యాలయంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సన్మానించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం కంట్రోలర్ రాములు, టీపీసీసీ అధికార ప్రతినిధి, విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ గౌరి సతీశ్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. – అబిడ్స్, ఫిబ్రవరి 10

అక్రమ కట్టడం కూల్చివేత

అంబర్‌పేట, ఫిబ్రవరి 10: బాగ్‌అంబర్‌పేట డివిజన్ రామకృష్ణనగర్ ఇంటి నం. 2–2–186/17/బి లో అనుమతి లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న అంతస్తును అంబర్‌పేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఏసీపీ వీరస్వామి నేతృత్వంలో సెక్షన్ మేనేజర్లు, ముషీరాబాద్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది కలిసి కూల్చారు. ఇంటి యజమానికి నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో ఇంటిని కూల్చివేశామని అధికారులు వెల్లడించారు.

సికింద్రాబాద్ డీసీసీ ఉపాధ్యక్షుడిగా గోవిందరావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10: సినీ నటుడు లయన్ డాక్టర్ సి.వెంకట గోవిందరావు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార